### పట్టిక 2. టీకాలు చేసే పద్ధతి

| వయస్సు | వ్యాధి /టీకా పేరు | స్ట్రెయిన్ | మోతాదు | పద్ధతి |
|---|---|---|---|---|
| **హేచరీలో** | | | | |
| 1 వ రోజు | మారెక్స్ వ్యాధి | HVT | 0.20 మి. లీ. | మెడ చర్మం క్రింద (ఎస్.సి.) |
| **నర్సరీలో** | | | | |
| 5 వ రోజు | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | లసోటా | ఒక చుక్క | కంటిలో |
| 14 వ రోజు | గంబొరో (IBD) | జార్జియా | ఒక చుక్క | నోటిలో |
| 21 వ రోజు | మశూచి (ఫౌల్ పాక్స్) | ఫౌల్ పాక్స్ | 0.20 మి. లీ. | ఐ. ఎం. / ఎస్.సి. ఇంజెక్షన్ |
| 28 వ రోజు | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | లసోటా | ఒక చుక్క | కంటిలో |
| **పెరటిలో** | | | | |
| 9 వ వారం | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | R2B | 0.50 మి.లీ. | ఎస్. సి. ఇంజెక్షన్ |
| 12 వ వారం | మశూచి (ఫౌల్ పాక్స్) | ఫౌల్ పాక్స్ | 0.20 మి.లీ. | ఎస్. సి. ఇంజెక్షన్ |

## సరఫరా

**ఫలదీకరణము చెందిన గ్రుడ్లు:** వనశ్రీ యొక్క ఫలదీకరణము చెందిన గ్రుడ్లు డైరెక్టరేట్ నుంచి పొందవచ్చును. గ్రుడ్లు పొదుగేసే వరకు చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి.

**ఒకరోజు వయస్సు గల కోడిపిల్లలు:** వీటిని పొందడానికి డబ్బును ముందస్తు చెల్లింపుపై హేచరీలో లభిస్తాయి. "ఐసిఎఆర్ యూనిట్ డిపిఆర్"కు అనుకూలంగా తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) లేదా నగదు ద్వారా ముందస్తు చెల్లింపు అందిన తరువాత మాత్రమే సరఫరా చేయబడుతాయి. క్రింది వివరాలతో RTGS / NEFT ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు: సంప్రదింపు చిరునామా: డైరెక్టర్, ఐసిఎఆర్- డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్-30 (టిఎస్), బ్యాంక్ పేరు: SBI, NIRD X రోడ్ బ్రాంచ్, ఖాతాదారు పేరు: "ICAR UNIT DPR", ఖాతా సంఖ్య: 52114970338, IFSC కోడ్: SBIN0020378. కరస్పాండెన్స్ కోసం దయచేసి మీ సంప్రదింపు చిరునామా, టెలిఫోన్ నంబర్ మరియు ఇ-మెయిల్ ఐడిని అందించండి.

**బుకింగ్ కోసం సంప్రదించవలసిన మరియు బుకింగ్ స్థితిని తెలుసుకోవడానికి:** హేచరీ, ఫోన్: 040-24018687. EPABX: 040-24015651, 24017000, Ext. 113, 114 (పని రోజులలో మాత్రమే). ఇమెయిల్: pdpoult@nic.in, dprhatchery@gmail.com. వెబ్ సైట్: www.pdonpoultry.org.



*ICAR- DPR Mobile App*


**ఐసిఎఆర్ - కోళ్ళ పరిశోధనా సంచాలనాలయం**

రాజేంద్రనగర్, హైదరాబాద్-500030 (తెలంగాణ)

ISO 9001-2015


# వనశ్రీ

## (వృద్ధిపొందిన నాటు కోళ్ళు)






**ఐసిఎఆర్ - కోళ్ళ పరిశోధనా సంచాలనాలయం**

ISO 9001-2015

స్థానిక కోళ్ళ జాతుల మాంసం మరియు గ్రుడ్లు మంచి రుచి కలగి ఉండి, రంగు-రంగుల ఈకెలు గలిగి ఉండును. ఇంటి పెరటి పెంపకంలో ఇవి తక్కువ ఖర్చుతో వృద్ధి చెందుతాయి. పెరటి మరియు ఇంటి బయట పెంపకంకు అనుకూల లక్షణాల వల్ల ఇవి దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో స్థానిక కోళ్ళ మాంసం మరియు గ్రుడ్లు అధిక డిమాండ్ కారణంగా వేరే వాటితో పోలిస్తే ఇవి ఎక్కువ ధర పలుకును. పెరటి వ్యవసాయం వల్ల గ్రామీణ ప్రాంతంలో స్థానిక కోళ్ళ పెంపకం జీవనోపాధి భద్రతను అందిస్తుంది. ఎందుకంటే ఇది గ్రామీణ పేదలకు జీవన ఆదాయ వనరుగా ఉపయోగపడుతాయి. మెరుగైన స్థానిక కోళ్ళ పెంపకం పెరడు లేదా ఇంటి బయట ఉత్పత్తి అయి వచ్చే ఆదాయం కుటుంబానికి సహాయపడుతుంది. స్థానిక కోళ్ళ డిమాండును తీర్చడానికి, హైదరాబాద్ ఐసిఎఆర్-డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, స్థానిక కోళ్ళ జాతుల సేకరణ, వాటి పరిరక్షణ మరియు మెరుగుదలపై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా అసీల్ (పిడి-4) జాతి నుండి ఉద్భవించిన వనశ్రీ కోళ్ళ పది తరాల నుండి వృద్ధి అయి మంచి పనితీరు కోసం అభివృద్ధి చేయబడ్డాయి. అందువల్ల, వనశ్రీ కోళ్ళ మెరుగైన (మాంసం మరియు గ్రుడ్లు) ద్వంద్వ ప్రయోజనాల వల్ల స్థానిక కోళ్ళు వాటి మాంసం మరియు గ్రుడ్లు ఉత్పత్తి ప్రయోజనాల కోసం వీటిని ఉపయోగించవచ్చు. వీటి ఆకర్షణీయమైన ఈకెలు బంగారు లేత పసుపు రంగు కలిగి ఉంటాయి. నిటారుగా ఉన్న భంగిమ, పొడవైన మరియు నిటారు మెడ, గంభీరమైన నడక, పొడవైన కాళ్ళు పొట్టి ముక్కు, ఆకర్షణీయమైన కళ్ళు, ఎరుపు చెవి, తెలుపు చర్మం మరియు పసుపు రంగు గల కాళ్ళు. ఈ లక్షణాలు అన్ని అసీల్ దూకుడు కోళ్ళను పోలి ఉంటాయి. మగ కోళ్ళు ఎక్కువగా పొడవాటి మెడ, ఈకలు కలిగి మరియు తోక ముందు నలుపు రంగు కొడవలి ఆకారం ఈకలతో ఉంటాయి. ఆడ కోళ్ళు అధిక భాగం బంగారు పసుపు రంగు కలిగి ఉంటాయి.

## వనశ్రీ పెంపకం యొక్క ప్రధాన ప్రయోజనాలు

వనశ్రీ మెరుగైన, స్వచ్ఛమైన జాతి కోళ్ళు. కాబట్టి ఇవి త్వరగా పెరుగుతాయి మరియు ఎక్కువ సంఖ్యలో గ్రుడ్లను ఉత్పత్తి చేస్తాయి. రైతులు వనశ్రీ యొక్క పొదిగే గ్రుడ్లను ఉపయోగించి క్రొత్త బ్యాచ్ కోడిపిల్లలను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ పద్ధతిలో కోడిపిల్లల క్రొత్త బ్యాచును సేకరించడానికి హేచరీకి రావాల్సిన అవసరం లేదు. వనశ్రీ యొక్క కొన్ని కోళ్ళు పొదిగే స్వభావం కూడా కలిగి ఉంటాయి మరియు సహజమైన పొదిగే లక్షణం వల్ల క్రొత్త బ్యాచ్ పిల్లలను పొందే అవకాశం ఉంటుంది.

### వనశ్రీ యొక్క ముఖ్యమైన లక్షణాలు

* ఆకర్షణీయమైన బంగారు పసుపు రంగు ఈకలు.
* పొడవైన కాళ్ళు, వేగంగా పరుగెత్తే సామర్థ్యం.
* అధిక శరీర బరువు కలిగి ఉంటాయి.
* ఎక్కువ సంఖ్యలో గ్రుడ్లు ఉత్పత్తి చేస్తాయి.
* లేత గోధుమ రంగు గుడ్లను ఉత్పత్తి చేస్తాయి.
* తక్కువ కొవ్వు పదార్థం కలిగిన మాంసాన్ని ఉత్పత్తి చేస్తాయి.
* బ్రతికే సామర్థ్యం అధికంగా కలిగి ఉంటాయి.
* మగ పక్షులలో దూకుడు సామర్థ్యం అధికం.

### పట్టిక 1. వనశ్రీ కోళ్ళ పనితీరు

| లక్షణం | ఫార్మ్ లో | ఫీల్డ్ లో |
|---|---|---|
| **శరీర బరువు** | | |
| 8 వారాలు | 500 – 570 గ్రా. | – |
| 20 వారాలు | 1.8 – 2.2 కేజీ (మగ) | 1.2 – 1.3 కేజీ (మగ) |
| | 1.4 – 1.6 కేజీ (ఆడ) | 1.0 – 1.1 కేజీ (ఆడ) |
| 40 వారాలు | 2.8 – 3.0 కేజీ (మగ) | 2.1 – 2.5 కేజీ (మగ) |
| | 1.4 – 1.6 కేజీ (ఆడ) | 1.4 – 1.8 కేజీ (ఆడ) |
| మొదటి గ్రుడ్డు పెట్టె వయస్సు | 160 – 180 రోజులు | 185 – 200 రోజులు |
| గ్రుడ్లు ఉత్పత్తి 72 వారాల వరకు (సంఖ్య) | 180 – 192 | 100 – 120* |
| **గ్రుడ్లు బరువు** | | |
| 40 వారాలు | 46 – 49 గ్రా. | 42 – 45 గ్రా. |
| 72 వారాలు | 48 – 50 గ్రా. | – |
| మాంసం దిగుబడి, 20 వారాలు | 68 – 70% | – |
| పిల్లలు పొదిగే సామర్థ్యం | 80.5 - 84.5% | – |
| హ్యాచబిలిటీ (ఫలదీకరణము చెందిన గ్రుడ్లు) | 82 – 86% | – |
| 8 వారాల వరకు బ్రతికే సామర్థ్యం | 94 – 95% | – |
| 20 వారాల వరకు బ్రతికే సామర్థ్యం | 85 – 92% | – |
| 21-40 వారాల వరకు బ్రతికే సామర్థ్యం | 90 – 95% | – |

★ అంచనా

## నర్సరీ నిర్వహణ

ప్రారంభ ఆరు వారాల వయస్సులో వీటికి బ్రూడింగ్ అవసరం. ఈ సమయంలో టీకాలు, ఆరోగ్య సంరక్షణ ఎంతో అవసరం.

**దాణా:** పెంపక సమయంలో అవసరమైన ఖనిజాలు, విటమిన్లు, సమతుల్య ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలి. స్థానికంగా లభించే దాణ పదార్థాలైన మొక్కజొన్న, బాజ్రా, జొన్న, రాగి, విరిగిన బియ్యం, తౌడు, పొద్దుతిరుగుడు కేక్, నట్-కేక్ మొదలైన వాటిని ఉపయోగించి దాణ తయారు చేయవచ్చు, 2400 కిలో కేలరీలు ME (శక్తి) / కిలోలు, 18% ప్రోటీన్, 0.85% లైసిన్, 0.38% మిథియోనిన్, 0.7% క్యాల్షియం మరియు 0.35% ఫాస్ఫరస్ సమపాళ్లలో ఉండాలి. అన్ని కోడిపిల్లలకు శుభ్రమైన త్రాగు నీటిని నిరంతరం లభ్యమయ్యే రీతిగా చూసుకోవాలి.

**ఆరోగ్య సంరక్షణ:** వనశ్రీ కోళ్ళు ధృడమైన మరియు కొన్ని బ్యాక్టీరియా పరాన్నజీవుల వ్యాధుల నిరోధకతను శక్తిని కలిగి ఉంటాయి. అయినప్పటికీ, సరైన సమయంలో టీకాలు వేయడం ద్వారా సాధారణంగా వచ్చే వైరల్ వ్యాధులైన మారెక్స్, కొక్కెర వ్యాధి (న్యూకాజిల్) మరియు మశూచి (ఫౌల్ పాక్స్) వ్యాధుల నుండి వీటిని రక్షించాల్సిన అవసరం ఉంది (దయచేసి టీకా షెడ్యూల్ కోసం పట్టిక 2 చూడండి).





